# చిన్న చిన్న తప్పులు

పల్లవి : చిన్న చిన్న తప్పులు చేయకమ్మా
ఆ తప్పులే తెచ్చు తిప్పలమ్మా ॥చిన్న॥

చరణం: టీనేజి వచ్చిందంటే
మ్యారేజికి ముందుంటారు
మైనారిటీ తీరక ముందే
మాయల్లో పడుతుంటారు ॥చిన్న॥

చరణం: ముద్దిస్తే ఏమవుతుందని
మురిపెంగా అంటారు
ఆ ముద్దులు హద్దు దాటితే
గోదారే హద్దంటారు ॥చిన్న॥

చరణం: ప్రేమించే ముందర ఎపుడు
కన్నోళ్ళే గుర్తుకు రారు
మాయ తెరలు తొలగిన పిదప
వారే తన దిక్కవుతారు ॥చిన్న॥

చరణం: తెలివి కలిగి ఉండాలి
తెగువను నువ్వు చూపాలి
ప్రతి అడుగూ వేసే ముందర
ఆలోచనతో సాగాలి ॥చిన్న॥

రచన
వి.నాగమూర్తి

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com